



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
డిసెంబరు 10, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## వందేమాతరంను విభజించడం వల్లే దేశం ముక్కలు

::: రాజ్యసభ చర్చలో హోం మంత్రి అమిత్ షా



## బెంగాల్ ఎన్నికల్లో లబ్ధికే వందేమాతరంపై చర్చ

::: కేంద్రంపై రాజ్యసభలో మల్లికార్జున ఖర్గే ధ్వజం

# రేపే తొలి విడత పంచాయతీ పోలింగ్

**ప్రచారం ముగిసిన వెంటనే బహిరంగ సభలకు నిషేధం**

**మొదటి విడతలో 4,236 సర్పంచ్-37,440 వార్డులకు పోలింగ్**

**189 మండలాల్లో 37,562 పోలింగ్ కేంద్రాలు సిద్ధం**

**సర్పంచ్ స్థానాల్లో 395 ఏకగ్రీవం.. మొత్తం 56.19 లక్షల మంది ఓటర్లు అర్హులు**

**11వ తేదీ ఉదయం 7 నుంచి 1 వరకు ఓటింగ్.. ఓట్ల లెక్కింపు కూడా అదే రోజు**

రాష్ట్రంలో తొలి విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం 5 గంటలకు పూర్తయ్యింది. ఎన్నికల నియమావళి ప్రకారం పోలింగ్‌కు 44 గంటల ముందు ప్రచారం నిలిచిపోవడంతో, ఈ సమయంలో బహిరంగ సభలు, ఎలక్ట్రానిక్ మీడియా మరియు రేడియోల ద్వారా ప్రచారం పూర్తిగా నిషేధితమని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి ఎం. మకరందు తెలిపారు. మొదటి విడతలో మొత్తం 4,236 గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాలు మరియు 37,440 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ కోసం రాష్ట్రవ్యాప్తంగా 189 మండలాల్లో 37,562 పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేశారు. నవంబర్ 27 నుంచి 29 వరకు

(మిగతా 2వ పేజీలో)






## మార్చి 14 నుంచి టెన్త్ పరీక్షలు

ప్రతీ పరీక్షకు నాలుగు రోజుల వ్యవధి

షెడ్యూల్ విడుదల చేసిన టెన్త్ పరీక్షల విభాగం

# ఓటర్ల జాబితా సవరణలో బెదిరింపులు

## : సుప్రీంకోర్టు తీవ్రమైన హెచ్చరిక

**సర్ సవరింపు పనుల్లో బూత్ స్థాయి అధికారులకు బెదిరింపుల ఆరోపణలు**

**ఇలాంటివి వెంటనే తమ దృష్టికి తెలియజేయాలని ఈసీకి ఆదేశం**

**బెదిరింపులు పెరిగితే గందరగోళం తప్పదని సుప్రీం హెచ్చరిక**

**రాష్ట్రాలు సహకరించకుంటే తీవ్రంగా పరిగణిస్తామని స్పష్టం**

**అధికారుల భద్రతపై అవసరమైతే ఆదేశాలు జారీ చేస్తామని సూచన**



న్యూఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న పశ్చిమ బెంగాల్‌తోపాటు మరికొన్ని రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2.0 (సర్) కార్యక్రమం కొనసాగుతున్న సందర్భ ంలో బూత్ స్థాయి అధికారులు, సంబంధిత సిబ్బం దికి బెదిరింపులు వస్తున్నాయనే అంశాన్ని సుప్రీంకోర్టు మంగళవారం తీవ్రంగా పరిగణించింది. ఇలాంటి ఘటనలు జరిగితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఎన్నికల సంఘానికి ధర్మాసనం సూచించింది. లేదంటే ఈ ధోరణి ఓటర్ల జాబితా ప్రక్రియలో తీవ్ర గందరగోళానికి

(మిగతా 2వ పేజీలో)







# కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం అమలు చేయాలని ఓయూలో ర్యాలీ






సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 8...దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని కోరుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయ అధ్యాపకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల నుంచి ర్యాలీగా బయలుదేరి పరిపాలనా భవన్ లో రిజిస్ట్రార్ ఆచార్య జి.నరేష్ రెడ్డి, ఓఎస్డీ ఆచార్య జితెందర్ కుమార్ నాయక్ లను కలిసి వినతి పత్రం సమర్పించారు. 108 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఘనంగా స్వాగతిస్తామని ఈ సందర్భంగా ఓయూ అధ్యాపకులు ప్రకటించారు. గత ఏడాది కాలంగా ఓయూలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు విద్య, పరిశోధనల్లో ఘననీయమైన పురోగతి సాధించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఓయూను మరో వందేళ్ల పురోభివృద్ధి దిశగా గౌరవ ఉపకులపతి ఆచార్య కుమార్ నేతృత్వంలో తీసుకెళ్లేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని.... ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావటం ఓయూ చరిత్రలోనే గొప్ప విషయంగా అభివర్ణించారు. ఇప్పటికే అధ్యాపకులకు రావాల్సిన ఎరియర్స్ సహా చాలా సమస్యలను పరిష్కరించారని.... కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ అమలు చేయటం ద్వారా తమ పదవీవిరమణ తర్వాత ఆర్థిక భద్రత ఉంటుందని వివరించారు. ఓయూను అంతర్జాతీయ విద్యాకేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి గారి ఆకాంక్షకు అనుగుణంగా... ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ నేతృత్వంలో ప్రతి ఒక్కరం భాగస్వాములం అవుతామని స్పష్టం చేశారు. 20 ఏళ్లుగా సీపీఎస్ లేకపోవటం వల్ల ఎంతో ఇబ్బంది ఎదుర్కొన్నామని... ప్రొఫెసర్ కుమార్ గారు చొరవ తీసుకుని అమలు చేయించాలని ఈ సందర్భంగా ఓయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ పి. చంద్రశేఖర్, నిజాం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీనివాసులు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీం, యూజీసీ డీన్ ప్రొఫసర్ లావణ్య, ప్రొఫెసర్ మల్లేశం, ప్రొఫెసర్ వెంకట లక్ష్మి, డాక్టర్ కొండా నాగేశ్వర్ అభిప్రాయపడ్డారు. వినతి పత్రం స్వీకరించిన అనంతరం సెనెట్ హాల్లో అధ్యాపకులను ఉద్దేశించి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితెందర్ కుమార్ నాయక్ లు అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడారు. బోధన, బోధనేతర ఉద్యోగులు అడగక ముందే చాలా సమస్యలను ఉపకులపతి ఆచార్య కుమార్ గారు పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎరియర్స్, సీఏఎస్, బోధన, బోధనేతర ఉద్యోగులకు పదోన్నతులు కల్పించారని వివరించారు. క్యూఎస్ వరల్ట్ ర్యాంకింగ్, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకుల్లో పురోగతి సాధించామని అన్నారు. ముఖ్యమంత్రి గారి పర్యటనలో ఓయూ రూపురేఖలే మారబోతున్నాయని... భవిష్యత్తులోనూ ఓయూలో ప్రశాంత విద్య, పరిశోధన వాతారణం, సుహృదభావ వాతావరణాన్ని నిలకొల్పేందుకు ఉపకులపతి చొరవ చూపబోతున్నారని గుర్తు చేశారు. బోధన, పరిశోధనల్లో పురోగతిని వివరించారు. సీపీఎస్ సమస్య పరిష్కరించేందుకు వీసీ సానుకూలంగా ఉన్నారని... వీలైనంత త్వరగా సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓయూ అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి - లింగస్వామికి మద్దతు తెలిపిన పద్మశాలీ నాయకులు

### సాయం చేసే చేతికె -ప్రగతి పాలన సాధ్యం - సురపల్లి కుచేల్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పద్మశాలి చేనేత నాయకులు, మార్కండేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి ఈ సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించాలని గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని వారిని శాలువతో సన్మానించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు, ఈ కార్యక్రమంలో మార్కండేశ్వర దేవస్థానం కమిటీ అధ్యక్షులు సురపల్లి కుచేల్, చెరుకుపల్లి లక్ష్మయ్య, గంజి రాములు, ఏలే నరసింహ, మేకని శ్రీను, దొర్నాల అంజయ్య, మిరియాల రాజారత్నం, సూరపల్లి రాములు, 4వ వార్డు సభ్యులు సురపల్లి వెంకటేశం, సింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## రాజన్న అండతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

### మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ

### ఉంగరం గుర్తుకు ఓటు వేద్దాం.. గ్రామ అభివృద్ధికి బాట వేద్దాం



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి నారాయణపూర్ గ్రామాన్ని అభివృద్ధి చెందాలంటే ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ ఈ సందర్భంగా మాట్లాడుతూ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ ల సహకారంతో వారి అండదండలతో గ్రామాన్ని అభివృద్ధి వైపు తీసుకువెళ్తామని తెలిపారు, గ్రామ అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరు ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి గెలిపించుకోవాలని తెలిపారు గ్రామం గత కొన్ని ఏండ్లుగా అభివృద్ధికి నోచుకోలేకపోయిందని గ్రామం ఎన్నో సమస్యలతో ఉందన్నారు ఆ సమస్యలను పరిష్కరించుకోవాలంటే అధికార పార్టీ అభ్యర్థి సిపిఐ పార్టీ బలపరుస్తున్న ఉప్పల విజయలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని గ్రామ ప్రజలను కోరారు మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ

## బెంగాల్ ఎన్నికల్లో లబ్ధికే వందేమాతరంపై చర్చ


### ::: కేంద్రంపై రాజ్యసభలో మల్లికార్జున ఖర్గే ధ్వజం



న్యూఢిల్లీ: పార్లమెంట్‌లో సామాన్య ప్రజల సమస్యలపై చర్చించి, పరిష్కరించిన రోజున మాత్రమే భారత మాతకు నిజమైన నివాళి అని రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తెలిపారు. త్వరలో బెంగాల్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ప్రధాని మోదీ వందేమాతరంపై చర్చను చేపట్టారని ఆయన విమర్శించారు. నిరుద్యోగం, దెబ్బతిన్న ఆర్థికవ్యవస్థ, రూపాయి విలువ పతనం తదితర దేశం ముందున్న ప్రధానమైన సమస్యలపై అందరి దృష్టినీ మళ్లించేందుకు కూడా ఈ చర్చను కేంద్రం నిర్వహిస్తోందని ఆరోపించారు. మంగళవారం ఆయన వందేమాతర గీతానికి 150 ఏళ్లవుతున్న సందర్భంగా జరిగిన చర్చలో పాల్గొని, దాదాపు గంటపాటు మాట్లాడారు. వందే మాతర గీతాన్ని రెండు చరణాలకే పరిమితం చేశారంటూ నెహ్రూపై ప్రధాని మోదీ, అమిత్‌షాలు విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ అంశంపై మహాత్మాగాంధీ, సుభాష్ చంద్ర బోస్, మదన్ మోహన్ మాలవీయ, ఆచార్య కృపలానీ, రవీంద్రనాథ్ ఠాకూర్ వంటి మహామహులతో కలిసి ఆయన తీసుకున్న నిర్ణయమన్నారు. అప్పట్లో వందేమాతరం ఆలపించేందుకు ఇష్ట పడిన వారు సైతం నేడు వందేమాతరం అంటున్నారని, ఇదే జాతీయ గీతం గొప్పదనమని ఖర్గే చెప్పారు.'దక్షిణాసియా దేశాలను బాహాటంగానే చైనా తన వైపు లాక్కుంటోంది. తన ఛాతీ 56 అంగుళాలని చెప్పుకుంటున్న ప్రధాని మోదీ చైనాకు వ్యతిరేకంగా ఒక్క మాటైనా మాట్లాడారా?'అని ఖర్గే ప్రశ్నించారు. యూపీఏ హయాంలో 55 రూపాలయ వరకు ఉన్న డాలరు విలువ నేడు ఏకంగా ఆకాశమంత ఎత్తుకు పెరిగి రూ.90కి చేరుకుందన్నారు. వందేమాతరం గురించి మాట్లాడటమంటే, ఆర్థిక వ్యవస్థ, అంతర్జాతీయ పరిణామాలను గురించి మాట్లాడుతున్నారంటూ అధికార పక్షాల సభ్యులు అభ్యంతరం తెలపగా అధ్యక్ష స్థానంలో ఉన్న చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ వారితో ఏకీభవించారు.

## వందేమాతరంను విభజించడం వల్లే దేశం ముక్కలు

### ::: రాజ్యసభ చర్చలో హోం మంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ: వందేమాతర గీతానికి వ్యతిరేకంగా మాట్లాడటం కాంగ్రెస్ రక్తంలోనే ఉందని హోం మంత్రి అమిత్ షా ఆరోపించారు. ఆనాడు జవహర్‌లాల్ నెహ్రూ వందేమాతర గీతాన్ని బుజ్జగింపు రాజకీయాల కోసం రెండుగా విడగొట్టడమే దేశ విభజనకు కారణమైందని, లేకుంటే దేశం ముక్కలై ఉండేది కాదని వ్యాఖ్యానించారు. వందేమాతర గీతం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్యసభలో మంగళవారం చేపట్టిన చర్చను మంత్రి ప్రారంభించి, మాట్లాడారు. వందేమాతరం 50 ఏళ్లు పూర్తి చేసుకున్న వేళ 1937లో జవహర్‌లాల్ నెహ్రూ ఈ గీతాన్ని రెండు ముక్కలుగా చేసి, కేవలం రెండు చరణాలకే పరిమితం చేశారన్నారు. బుజ్జగింపు రాజకీయాల్లో భాగంగానే ఆయన అలా చేసినట్లు చాలా మంది భావించారని, వందేమాతరంను రెండుగా విభజించకుంటే దేశం ముక్కలయ్యేది కాదని కూడా అనుకున్నారని తెలిపారు. ఇప్పటికీ కాంగ్రెస్ అలాంటి రాజకీయాలు చేస్తోందన్నారు. వందేమాతర గీతం 100 ఏళ్లు పూర్తి చేసుకున్న వేళ దేశంలో అత్యవసర పరిస్థితి విధించి, ప్రతిపక్ష నేతలను జైళ్లకు పంపించిందన్నారు. జాతీయ గీతాన్ని త్వరలో పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలతో ప్రతిపక్షం ముడిపెట్టడాన్ని ఆయన నిరసించారు. దేశ సాంస్కృతిక జాతీయవాదాన్ని మేలుకొల్పిన మంత్రం వందేమాతరమని ఆయన చెప్పారు.స్వాతంత్ర్యోద్యమ సమయంలో ఆ గీతం ఎలాంటి ప్రముఖ పాత్ర పోషించిందో నేటికీ ఆ గీతానికి అంతే ప్రాముఖ్యత ఉందన్నారు. భవిష్యత్ వికసిత్ భారత్‌కు కూడా వందేమాతరం ఎంతో అవసరమైందని చెప్పారు. ఇతర అంశాల నుంచి దృష్టి మళ్లించేందుకే వందేమాతరంపై ప్రభుత్వం చర్చకు పెట్టిందని చాలా మంది కాంగ్రెస్ సభ్యులు అనుకుంటున్నారన్న ఆయన.. కీలక అంశాలపై చర్చకు ప్రభుత్వం ఎన్నడూ భయపడలేదన్నారు. పార్లమెంట్ నుంచి వాకౌట్ చేయకుండా, సరిగ్గా కార్యకలాపాలు జరగనిస్తే అన్ని అంశాలపైనా చర్చకు అవకాశమేర్పడుతుందని అమిత్ షా తెలిపారు.

## గ్రామాభివృద్ధి లక్ష్యంగా... సర్పంచ్‌గా గెలిపించండి

### జాఫర్ గూడ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎర్ర వెంకటేశ్ యాదవ్



అబ్దుల్లాపూర్మెట్, వార్త మిర్రర్ అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని జాఫర్ కూడా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి తనకు ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎర్ర వెంకటేష్ యాదవ్ కోరారు. గత 20 ఏళ్లుగా రాజకీయాలలో కొనసాగుతూ గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేశానని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారం లో ఉన్న గ్రామంలో మౌలిక వసతులను కల్పన కోసం శాసనసభ్యులు, మంత్రులను కలిసి నిధులు మంజూరీకి ప్రయత్నించడం జరిగిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో జాఫర్ కూడా గ్రామాభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులను తీసుకువచ్చి అభివృద్ధి చేసేందుకు తనకు గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. గ్రామంలో రేషన్ కార్డు లేని పేదలకు రేషన్ కార్డుల మంజూరుకి, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పించన్ల మంజూరి కోసం కృషి చేస్తానని తెలిపారు.

## జీవితంపై విరక్తి చెంది వృద్ధురాలు ఆత్మహత్య



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 9

ఈ కేసు యొక్క సంక్షిప్త వాస్తవాలు ఏమిటంటే, తేదీ 09-12-2025న ఉదయం 7.30 గంటలకు ఫిర్యాదుదారుడు తాటిపాముల లక్ష్మణ్ తండ్రి కొండయ్య వయస్సు 35 సంవత్సరాలు, పోచమ్మవాడ, రాయికల్ పట్టణం, అను అతను పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినాడు, అతని తల్లి అయినా మృతురాలు తాటిపాముల దేవక్క భర్త. కొండయ్య వయస్సు 82 సంవత్సరాలు, పోచమ్మవాడ, రాయికల్ పట్టణం అను ఆమె గత కొద్ది రోజుల నుండి మానసిక స్థితి సరిగా లేక బాధపడుతూ, అటూ ఇటూ తిరుగుతూ, జీవితంపై విరక్తి చెంది ఈరోజు ఉదయం 7.00 గంటలకు ఇంటి ముందు గల బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకుందని ఫిర్యాదు ఇవ్వగగా కేసు నమోదు చేయనైనదని రాయికల్ ఎస్ ఐ సుధీర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎల్లగిరి గ్రామ సర్పంచ్ గా రిక్కల మహేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక



చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 9 ( వార్త మిర్రర్ ) : చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా రిక్కల మహేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు ఎల్లగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జ్ పెద్దగోని రమేష్ గౌడ్ అభినందనలు తెలియజేశారు. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ గా పోటీ చేయడానికి సర్పంచ్ అవకాశం కల్పించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. స్వచ్ఛమైన పాలన, పారదర్శకత, గ్రామాభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎల్లగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పెద్దగోని రమేష్ గౌడ్ సహకారంతో, గ్రామ పెద్దల సహకారంతో ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి సహకరించిన అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకే ప్రజా బాట

### ::: జిల్లా విద్యుత్ శాఖ అధికారి డిఈ డిఎస్ మల్లికార్జున

చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 9 ( వార్త మిర్రర్ )విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకే ప్రజా బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు జిల్లా విద్యుత్ శాఖ అధికారి డిఈ డిఎస్ మల్లికార్జున అన్నారు.మంగళవారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి రాం నగర్ లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో పలు వీధుల్లో పాల్గొనడం జరిగింది. తరంతరం రాంనగర్ కాలనీవాసులను విద్యుత్ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ విన్నూతనంగా ప్రజా బాట కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఈడిఎస్ మల్లికార్జున, ఏడిఈ పద్మ, ఏఈ సతీష్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## ఓటర్ల జాబితా సవరణలో బెదిరింపులు: సుప్రీంకోర్టు తీవ్రమైన హెచ్చరిక

దారితీస్తుందని హెచ్చరించింది.సర్ అమలు సమయంలో ఎదురవుతున్న ఇబ్బందులపై దాఖలైన పిటిషన్లను పరిశీలించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి ఉన్న ధర్మాసనంజాబితా తయారీ చేస్తున్న అధికారులకు రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించకపోతే దానిని తీవ్రంగా పరిగణిస్తామని స్పష్టం చేసింది.రాష్ట్రాలు సహకరించకపోవడం, ప్రక్రియలో ఆటంకాలు సృష్టించడం, అధికారులను బెదిరించడం వంటి విషయాలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఎన్నికల సంఘం తరఫున హాజరైన న్యాయవాది రాకేశ్ ద్వివేదికి సూచించింది. అవసరమైతే అధికారుల భద్రతపై తగిన ఆదేశాలు కూడా జారీ చేస్తామని తెలిపింది.పరిస్థితి మరింత దిగజారితే రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలోని పోలీసు సిబ్బందిని డిప్యుటేషన్‌లో పెట్టకుండా మార్గం ఉండకపోవచ్చని ద్వివేది వ్యాఖ్యానించారు. అయితే, ఎన్నికల ప్రక్రియ అధికారికంగా ప్రారంభమయ్యే వరకు ఈసీ అలాంటి చర్యలు తీసుకోలేదని ధర్మాసనం స్పష్టం చేసింది.

# చందంపేట సర్పంచిగా ఎండి సాధిక్ ఏకగ్రీవం

గ్రామంలో 10 వార్డుల సభ్యులు ఏకగ్రీవం.. ఏకగ్రీవం చేసిన గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చెయ్యను

చందంపేట గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా పనిచేస్తా.. గ్రామ సేవే లక్ష్యంగా పనిచేస్తా

గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు అభినందనలు.. ఎమ్మెల్యే బాలు నాయక్ ఆశీర్వాదంతో సర్పంచ్‌గా ఏకగ్రీవం

చందంపేట డిసెంబర్ 09 వార్త మిర్రర్ ::చందంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎండి సాధిక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అంతేకాకుండా గ్రామంలోని 10 వార్డు ల సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థి ఎండి సాధిక్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం లో చందంపేట మండల కేంద్రం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.చందంపేట అన్ని గ్రామాల కంటే తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శవంతమైన గ్రామంగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు. గ్రామ పెద్దలందరూ కలిసికట్టుగా ఉండి తనకు గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం చేసిన గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ గ్రామ సేవే లక్ష్యంగా పనిచేస్తానని వారు అన్నారు. గ్రామ అభివృద్ధి పట్ల నా నిబద్ధతను వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజల సేవ కోసం ముందుకు వచ్చిన సాధారణ వ్యక్తిని మీ ఆశీస్సులు మద్దతుతో మంచి మార్పు తీసుకురావడమే నా లక్ష్యంగా ముందుకు వచ్చినందుకు మీరు నాపై నమ్మకంతో ఏకగ్రీవం చేసినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా గ్రామాభివృద్ధి పారదర్శక పాలన ప్రజల సమస్యలను ప్రధానంగా పరిష్కరించే దిశగా పనిచేస్తానని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ ఆశీర్వాదంతో చందంపేట గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా ఆధునిక పద్ధతిలో అభివృద్ధి చేయాలన్న దృఢ సంకల్పంతో పనిచేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.





## ఉద్యోగ, ఉపాధ్యాయులు ఓటు హక్కు కొరకు పోస్టల్ బ్యాలెట్ కౌంటర్ ఏర్పాటు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 9గ్రామపంచాయతీ రెండో విడత ఎలక్షన్ లో భాగంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కౌంటర్ ను జగిత్యాల జిల్లా రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో చిరంజీవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వో వేణు మాధవ్, పి ఓ గాజంగి రాజేశం, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య పాల్గొన్నారు.

# కమలాపూర్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా నర్రా రేఖ బాలు

**ఎమ్మెల్యే బాలు నాయక్ ఆశీర్వాదంతో సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు**

**అమూల్యమైన ఓటును బ్యాట్ గుర్తుపై వేసి గెలిపించండి**

**కమలాపూర్ ను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడం ప్రధాన లక్ష్యం**



దేవరకొండ డిసెంబర్ 09 వార్త మిర్రర్:దేవరకొండ మండలం కమలాపూర్ గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా శ్రీమతి నర్రా రేఖ బాలు ను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రకటించారు. అనంతరం కమలాపూర్ గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి నర్రా రేఖ బాలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించినందుకు ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం, ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపడం తన ప్రధాన ధ్యేయమని తెలిపారు. గ్రామ అభివృద్ధికి తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల మెరుగుదల అత్యవసరమని, వాటిని ప్రాధాన్యతగా తీసుకుని పనులు చేపడతామని వారు హామీ ఇచ్చారు. కమలాపూర్ మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడం తన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పట్ల అనుభవం పనిచేసే తత్వం సమాజసేవ లక్ష్యంగా ముందుకు సాగుతానని అంతేకాకుండా గ్రామంలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేస్తానని వారు తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని గ్రామ అభివృద్ధి పట్ల నా నిబద్ధతను వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజల సేవ కోసం ముందుకు వచ్చిన సాధారణ వ్యక్తిగా మీ ఆశీస్సులు మీ మద్దతు మంచి మార్పు తీసుకురావడమే నా లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నానని గ్రామస్తులు, ముఖ్యంగా యువత మీ అమూల్యమైన ఓటును బ్యాట్ గుర్తుపై వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని వారు కోరారు.




### ముదిగొండ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి

# ముంత విజయలక్ష్మి- మల్లేష్

**గ్రామ అభివృద్ధియే ప్రధాన లక్ష్యం**

**మీ ఆశీస్సులు మద్దతుతో మంచి మార్పు తీసుకువస్తా:**



దేవరకొండ డిసెంబర్ 09 వార్త మిర్రర్ దేవరకొండ మండలం ముదిగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ముంత విజయలక్ష్మి–మల్లేష్ ను గ్రామస్తులు మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని వారు తెలిపారు. అంతేకాకుండా దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో పరిగెడుతుందని అన్నారు.ముదిగొండ గ్రామాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శవంతమైన గ్రామంగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా ఉండి గ్రామ సర్పంచ్ గా గెలిపించాలని కోరారు..గ్రామ ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ గ్రామ సేవే లక్ష్యంగా పనిచేస్తానని వారు అన్నారు. గ్రామ అభివృద్ధి పట్ల నా నిబద్ధతను వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజల సేవ కోసం ముందుకు వచ్చిన సాధారణ వ్యక్తిని మీ ఆశీస్సులు మద్దతుతో మంచి మార్పు తీసుకురావడమే నా లక్ష్యంగా పనిచేస్తానని వారు తెలిపారు.గ్రామాభివృద్ధి పారదర్శక పాలన ప్రజల సమస్యలను ప్రధానంగా పరిష్కరించే దిశగా పనిచేస్తానని వారు ధీమా వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలందరూ మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ముదిగొండ గ్రామ ప్రజలను కోరారు.




# అందరికీ సత్వర న్యాయం అందేలా చూస్తా

**జిల్లా ఐదవ ఎడిజె చంద్రశేఖర్ రావు**

మిర్యాలగూడ , డిసెంబర్ 9:- (వార్త మిర్రర్)మిర్యాలగూడ కోర్టులో జిల్లా ఐదవ అధనపు నూతన న్యాయమూర్తిగా కెవి.చంద్రశేఖర్ రావు బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు అదనపు జిల్లా జడ్జిగా ఉన్న జి.వేణు హైదరాబాద్ కు బదిలీ కాగా ఖమ్మం లో పని చేస్తు మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా జడ్జిగా బదిలీపై వచ్చిన కేవీ చంద్రశేఖర్ రావును ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాదరంగా మంగళవారం స్వాగతం పలికారు.బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొనగా బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులతో మంగళవారం పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఐదవ అదనపు జడ్జి కెవి.చంద్రశేఖర రావు మాట్లాడుతూ పాత కేసులలో న్యాయవాదులు, సిబ్బంది సహకరించాలని కోరుతున్నానని, బార్ అండ్ బెంచ్ సహకారంతో కక్షిదారులకు సత్వర న్యాయం అందేలా చూస్తానన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ అలుగుబెల్లి భూపతిరెడ్డి, ఉపాధ్యక్షులు సుండి శ్రీనివాస్,న్యాయవాదులు కొంక వెంకన్న, సిహెచ్ రఘురామారావు, సకినాల వేలాద్రి, గోదాల వెంకటరెడ్డి, చంద్రశేఖరెడ్డి, గూడూరు శ్రీనివాస్, పెంటారెడ్డి, పి.రమణారెడ్డి,మోదాల మల్లేష్, మంద సైదులు, ఎల్లయ్య, రాయారపు భాస్కర్, కుమార్ రెడ్డి, కందిబండ శ్రీనివాస్, ఇబ్రహీం, ఏచూరి శ్రీనివాస్, కరణం లింగయ్య పాల్గొన్నారు.



# అర్జీదారు వద్దకే భూమి రిజిస్ట్రేషన్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 9ఁజగిత్యాల జిల్లా రాయికల్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగార్జున అర్జీదారు వద్దకే వచ్చి రిజిస్ట్రేషన్ చేశారు. పేరాలసిస్ తో ఉన్న కుమ్మరి పెల్లి గ్రామానికి చెందిన అర్జీదారు కొడిమ్యాల ఇందమ్మ తన భూమిని అమ్మకం చెయ్యగా అట్టి భూమీ కొనుగోలు రిజిస్ట్రేషన్ నిమిత్తం కుటుంబం సభ్యులు ఆమెను తహసీల్దార్ కార్యాలయ ప్రాగణం వరకు ఆటోలో తీసుకురాగా అర్జీదారు నడవలేని స్థితిలో ఉందని తెలుసుకున్న తహసీల్దార్ నాగార్జున మానవత్వంతో స్పందించి కార్యాలయం బయట ఆటోలో ఉన్న ఆమె వద్దకు ప్రత్యేకంగా వచ్చి వివరాలు తీసుకుని ఐరస్, ఈ కె వై సి సంతకాలు తీసుకుని రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి పత్రాలు అందజేశారు.

# చార్మినార్ జోన్ మాకొద్దని ఆగ్రహిస్తున్న కాలనీ వాసులు

**సమిష్టిగా పోరాడి మన ప్రాంతాన్ని కాపాడుకుందాం.. శ్రీరాములు అందెల**

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 09 : బడంగ్ పేట్ కార్పొరేషన్ ను సౌత్ సౌత్ జోన్ లో ఉన్నటువంటి చార్మినార్ జోన్ లో విలీనం చేయడాన్ని నిరసిస్తూ గుర్రం గూడా 6వ డివిజన్, 7వ డివిజన్ మాజీ కార్పొరేటర్లు దడిగ శంకర్ మరియు గడ్డం లక్ష్మా రెడ్డి ల ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం గుర్రం గూడా లోని వివిధ కాలనీ వాసులతో కలిసి సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు...ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ ఆవేదనను శ్రీరాములు తో వ్యక్తపరుస్తూ ఎట్టి పరిస్థితుల్లో బడంగ్ పేట్ ను ప్రత్యేక జోన్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని దాని కొరకు తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు విలీనానికి వ్యతిరేకంగా కాలనీవాసులందరూ తమ సంతకాలను చేసి కార్పొరేటర్లకు అందించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ పార్టీలకతీతంగా మన ప్రాంతం కొరకు పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని మీ యొక్క సూచనలను అభిప్రాయాలను తీసుకునేందుకే ఈ సమీక్ష సమావేశం నిర్వహించామని రాష్ట్ర ప్రభుత్వం బడంగ్ పేట్ ను ప్రత్యేక జోన్ గా ప్రకటించేదాకా సమిష్టిగా పోరాడుదామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి, రాళ్ల గూడెం రామకృష్ణా రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గూడెపు ఇంద్రసేన, బిజెపి సీనియర్ నాయకులు జంగా రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్చల భాస్కర్ రెడ్డి, వివిధ కాలనీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కాలనీవాసులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





## 60 ఏళ్ల ఆకాంక్షను సాకారం చేసిన సోనియాగాంధీ

**- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 9

కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగిన ఉక్కు సంకల్పంతో 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన త్యాగశీలి సోనియాగాంధీ అని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజిరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన కొనసాగుతోందని, సోనియా గాంధీ ఆదేశానుసారం ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకుంటున్నారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించామని, రైతన్నలను రుణ విముక్తులు చేశామని అన్నారు. 2009 డిసెంబర్ 9న అప్పటి యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ, ప్రధాని మన్మోహన్ సింగ్, హెూంమంత్రి పి.చిదంబరం నేతృత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ఎలా ప్రారంభమైందో అని ఆయన గుర్తు చేశారు. సోనియాగాంధీ తెలంగాణ ప్రజల దశాబ్దాల కోరికను, ఆకాంక్షను సాకారం చేసి, తెలంగాణ ప్రజలకు ఒక తల్లిగా, మనది తెలంగాణ రాష్ట్రమని ప్రకటించడం తెలంగాణలోని ప్రతి వ్యక్తి గర్వపడేలా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, నాయకులు తంగేళ్ల రమేష్, కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య, కొమ్ముల ఆది రెడ్డి, బత్తిని భూమయ్య, షాకీర్, పొన్నం శ్రీకాంత్, బొంగోని భూమా గౌడ్, కడకుంట్ల నరేష్, దువ్వాక రాజారెడ్డి, కొత్త పెల్లి గోపాల్, అశోక్,కాశ వేణి రాజేష్, గుండేటి ఆనందం, బొమ్మ కంటి నవీన్, శివ, పాల్గొన్నారు.

# మిత్రపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ కాల్వపల్లి సర్పంచ్ అభ్యర్థి శివలీలని గెలిపించండి

**లిపట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి**

మిర్యాలగూడ , డిసెంబర్ 9:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామంలో మిత్ర పక్షాలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని జంగిలి శివలీలని గెలిపించాలని కోరుతూ ఇంటింటా గాయం ఉపేందర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలో నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని తెలిపారు. శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ఉందన్నారు. పేద ప్రజలకు ఉచితంగా సన్నబియ్యం అందించిన ఘనత దేశంలో రాష్ట్రానికి దక్కుతుందని నియోజకవర్గంలో అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించారని ప్రతి ఒక్కలందరుడికి 5 లక్షల రూపాయలతో ప్రభుత్వ ఇల్లు నిర్మిస్తుందని గ్రామాలలో ప్రతి ఒక్కరికి ఫ్రీ కరెంటు ద్వారా ఎంతోమందికి మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి శివలలీల కత్తెర గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, మునిసిపల్ మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్రెడ్డి గారు, జంగిలి లింగయ్య, దామ సైదులు, వీరేపల్లి రామకృష్ణారావు, జంగిలీ లింగయయాదవ్ గారు ,బత్తుల ఆంజనేయులు, మండల వెంకటయ్య నుకపంగా మోహన్ తలకోప్పుల కిరణ్ ,నూకపంగా జానయ్య, నేరెళ్ల సంజయ్ కుమార్, జంగిలీ గోపి పదర వినోద్, బత్తుల శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

